క్లుప్తంగా

సస్పెండ్ చేయాలి

సూర్యాపేటటౌన్ : మద్దిరాల కేజీబీవీలో ఆరవ తరగతి చదువుతున్న గీతిక అనేక విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఏఎస్ఎం, ప్రిన్సిపల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించారు. కార్యక్రమంలో బానోత్ వినోద్, అక్కినపల్లి వినయ్, సుమన్, మురళి, సుమల పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

అర్వపల్లి : హైదరాబాద్‌లోని రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో జాజిరెడ్డిగూడెంలోని నిరుపేదలకు శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇందిర, గొల్లబోయిన అక్కులు, కరుణకుమార్, బింగి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పోరాట యోధుడు ఏచూరి

నూతనకల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి అని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం చిల్పకుంట్లలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాఘవులు, సామ వెంకట్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సామ సురేందర్‌రెడ్డి, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

నూతనకల్ : దామోదర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో యువజన కాంగ్రెస్ సభ్యులకు క్రికెట్ కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల రామచంద్రు, పసుల రవి, జలగం గౌతమ్, లింగాల గోపి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి సర్వే

తిరుమలగిరి : మండలంలోని తాటిపాముల గ్రామం నుంచి వస్తా కొండూరు గ్రామానికి వెళ్లే దారిలో బిక్కేరు వాగుపై నిర్మించనున్న బ్రిడ్జి లెవలింగ్ కోసం ఐబీ అధికారులు శనివారం డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, రమేష్ బాబు, బోయపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ప్రదర్శన

అర్వపల్లి : పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొమ్మాల పల్లె దవాఖానా ఎంఎల్‌హెచ్‌పీ టి.వస్రిత కోరారు. పోషణ మాసం సందర్భంగా కొమ్మాలని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతుల సరస్వతి, ఊర్మిళ, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిత్రపటం బహూకరణ

తుంగతుర్తి : దామోదర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బత్తుల లోకేష్ తాను గీసిన చిత్రపటాన్ని శనివారం సూర్యాపేటలో ఆర్డీఆర్‌కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ఖండించాలి

నూతనకల్ : కొత్తగూడెం జిల్లా మణుగూర్‌లో అరెస్టు చేసిన పౌరహక్కుల సంఘం నేతలను విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూసు ఉప్పలయ్య, సోమయ్య, గోపాల్, వెంకన్న, మల్లయ్య, పాపారాయుడు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



అర్వపల్లి : పర్సాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో హిందీ భాషా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



పెన్‌పహాడ్ : పాఠశాలకు హిందీ పుస్తకాలు అందజేస్తున్న దాత

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హిందీ ఉపాధ్యాయురాలు సుభాషిణిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్‌రెడ్డి, హిందీ పండిట్ కొత్తపల్లి శుభాషిణి, కాల్‌రాం, లక్ష్మీనారాయణ, సురేష్, గౌతమి, సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ భాషల్లో హిందీకి ప్రత్యేక స్థానం

తుంగతుర్తి : దేశ భాషల్లో హిందీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని శ్రీ విద్యా భారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాఠశాలలో నిర్వహించిన హిందీ దివస్‌లో పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో వివిధ ప్రాంతాల ప్రజలను ఐకమత్యం చేయడానికి హిందీ ఎంతో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. విద్యార్థులు హిందీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.మల్లయ్య, డైరెక్టర్ ఎండీ నజీర్, ఉపాధ్యాయులు అంబటి రమేష్, లింగమూర్తి, ఈరోజి, సురేష్, సరిత, స్వప్న, అనిత, మున్నీ, సునీత, ఉమ పాల్గొన్నారు.



తిరుమలగిరి : జలాల్‌పురంలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి శాంతయ్య

పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

తిరుమలగిరి : మండల పరిధిలోని జలాల్‌పురం ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాధికారి ఐ.శాంతయ్య గ్రంథాలయాన్ని ప్రారంభించారు. హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.3 వేల విలువ గల పుస్తకాలను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ టి.భీమ్‌సేన్ గ్రంథాలయానికి అందించారు. ఇదే పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీలత పాఠశాలకు రూ.12 వేల విలువ గల ప్రింటర్, స్కానర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు హిందీ పుస్తకాలు అందజేత

పెన్‌పహాడ్ : మన దేశ ప్రజల్లో హిందీ భాష ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తుందని సూర్యాపేట, పెన్‌పహాడ్ మండలాల ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలకు రూ.3వేల విలువ చేసే హిందీ కథల పుస్తకాలను అందించిన దాత ఆనంద భాస్కర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం డి.కృష్ణప్రసాద్, ఎస్. రాములు, రఫియా, భిక్షం, వెంకటేశ్వర్లు, మహబూబ్ అలీ, క్రిష్ణయ్య, హనుమంతు, శ్రీధర్, పద్మ, పవిత్ర, నాగమణి, వెంకటయ్య, బాను బేగం, రవి, సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా స్వరూపం గ్రంథం ఆవిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సారస్వత పరిషత్ సభ్యులు

భానుపురి : జిల్లా కేంద్రంలోని సుధాబ్యాంకు ఆడిటోరియంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడారు. ఈ గ్రంథాన్ని 40 మందికిపైగా పండితులు, రచయితలు రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి గణేష్, జురుచున్నయ్య, సిల్మా నాయక్, రింగు రాంమూర్తి, కె.రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, షీలా, గోడితల వెంకటేశ్వర్లు, దామరాజు, సూర్యకుమార్, లింగమూర్తి, సత్తయ్య, ఆనంద్, నరసింహ రాజు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుల సేవలు మరువలేనివి



అర్వపల్లి : రామన్నగూడెంలో సాయుధ పోరాట ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



పెన్‌పహాడ్ : చీదెళ్లలో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అర్వపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుల సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి చెప్పారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రామన్నగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులచే ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా నాయకుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కట్టా నర్సింహ, ఆనంద్, బూర్గుల ప్రభాకర్, వజ్జె వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం గాజులమల్కాపురం, చీదెళ్ల గ్రామాల్లో సాయుధ పోరాట యోధుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, రణపంగ కృష్ణ, దేవరం వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, చినపంగి నర్సయ్య, చందా చంద్రయ్య, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, మోదుగు వెంకటరెడ్డి, డాంగే, వినోద్‌కుమార్, సైదా, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



సూర్యాపేట రూరల్ : విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సూర్యాపేట రూరల్ : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ పరిధిలోని రాయినిగూడెంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెల్గూరి వెంకటేశం, వినోద, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలగబోయిన మధు, రాంరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పీజీఎఫ్ పాఠశాలలో విద్యార్థులకు శనివారం పలువురు నాయకులు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న యాదవ్, వీరబోయిన సతీష్ యాదవ్, గంపల కరుణాకర్, మానుపురి గోవర్ధన్. పచ్చిపాల శ్రీను, ఎరుకల సర్వయ్య, పచ్చిపాల నాగమల్లు, మోరపాక శంకర్, పచ్చిపాల మధు, చెరుకుపల్లి మధు, నాగభూషణాచారి, భరత్, గంగరబోయిన శ్రీను, బొల్లెపాక ఏసు, చెరుకుపల్లి జానయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

నాగారం : గణేష్ నిమజ్జన వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీజేల నిర్వాహకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించొద్దని సూచించారు. ఉత్సవాల్లో డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి

నాగారం : వినాయక నిమజ్జన వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఉన్నందున ఉత్సవ కమిటీల సభ్యులు తమ తమ గ్రామాల్లో అందుబాటులో ఉన్న చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అన్ని శాఖల సిబ్బంది, ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తిదాయకం

పెన్‌పహాడ్ : సీపీఎం సీనియర్ నాయకుడు మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన మర్రిపెల్లి వెంకయ్య సంతాపసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. శత్రువుల బారి నుంచి కమ్యూనిస్టు పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో ఆయన చూపిన తెగువ మరువలేనిదని తెలిపారు. సంతాపసభలో ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్‌రాములు, తప్పెట్ల స్కైలాబ్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, మడ్డి అంజిబాబు, పులుసు సత్యం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

నిర్మాణాలు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



ధ్వంసమైన నిర్మాణాలు పరిశీలిస్తున్న గ్రామస్తులు

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల జెడ్పీహెచ్ఎస్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన పలువురు డిమాండ్ చేశారు. శనివారం వారు గ్రామంలో మాట్లాడారు. బి.చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న నీటి ట్యాంకు, మూత్రశాలలు, నల్లాలను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ధ్వంసమైన నిర్మాణాలను పరిశీలించిన వారిలో గుద్దేటి చిన్న వెంకన్న, శిగ వీరస్వామి, చెరుకు నగేష్, అనంతుల ఆంజనేయులు, గుయ్యం ఆనంద్, ముక్కంటి, శ్రీనివాస్, మల్లేష్ ఉన్నారు.

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



పెన్‌పహాడ్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దామోదర్‌రెడ్డికి పెన్నులు, నోట్‌పుస్తకాలు అందజేస్తున్న భైరు దుర్గయ్య గౌడ్



దామోదర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న 32వ వార్డు కౌన్సిలర్ జహీర్



1వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మకు కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి ఆర్డీఆర్

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, నాయకులు పిన్నాని కోటేశ్వర్‌రావు, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్డి కేశవులు, భూక్య సందీప్‌రాథోడ్, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గజ్జెల సైదిరెడ్డి, దామోదర్‌రెడ్డి, రవీందర్, జానిమియా, దుబ్లా, భూక్య శ్రీను, విజయ్‌రెడ్డి, నాగరాజు, రవి, వెంకట్ రెడ్డి, వెంకన్న, పేర్ల శ్రీధర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శనివారం రాత్రి తిరుమలగిరి ఎక్స్‌రోడ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్‌రెడ్డి, కేసిడి వెంకటలక్ష్మారెడ్డి, ఎండీ కలీంపాషా, కందుకూరి విశ్వేశ్వర్, చింతకాయల సుధాకర్, చెన్నబోయిన మధు, వెంకన్న, సాయి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నర్సిరెడ్డి, పన్నాల రమామల్లారెడ్డి, కట్టా మల్లారెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, పసుల అశోక్ యాదవ్, నెల్లుట్ల మహేష్, నకిరేకంటి మధు, జటంగి గణేష్, బొడ్డుపల్లి అంజయ్య, జాకీర్ హుస్సేన్, జి. కృష్ణ, నెల్లుట్ల మహేష్, మరికంటి మహేష్, మద్దెల సురేందర్, బంటు భద్రి, బత్తిని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మద్దిరాల : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కుక్కడం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మల్లం సతీష్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుమతీ వెంకన్న, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, పాక అమృతమల్లు, కొమ్ము అంజయ్య, ఉబ్బని రఘుపతి, చామకూరి మల్లయ్య, వల్లపు రమేష్, వెంకన్న, మద్దెల రాములు, మల్లం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పెండెం రాంమూర్తి, ఉప్పుల రాంబాబు, అజయ్, బ్రహ్మచారి, రాములు, వెంకన్న, అంజయ్య, అబ్దుల్ పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌కు సన్మానం..

నాగారం : దామోదర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి శనివారం ఆయనను సూర్యాపేటలో సన్మానించారు. సమాచార హక్కు వికాస సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..

అర్వపల్లి : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం, కొమ్మాల తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, బింగి కృష్ణమూర్తి, అమీనోద్దీన్, సోమయ్య, కృష్ణమూర్తి, నరేష్, రాంబాబు, బన్నీ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతమళ్ల రమేష్, మాజీ ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, వీరబోయిన సైదులు, యల్కపల్లి వెంకన్న, వీరబోయిన మహేష్, యల్కపల్లి సైదులు, వెన్న మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వినాయకుడి మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో వినాయకుడి నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



అర్వపల్లి : గోపాలపురంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



తుంగతుర్తిలోని పాతబడి సెంటర్‌లో అన్నదానం చేస్తున్న సంకినేని వరుణ్‌రావు



సూర్యాపేట పీఎస్సార్ సెంటర్‌లో అన్నదానం..



సూర్యాపేటలోని జమ్మిగడ్డలో..



మద్దిరాల : కుక్కడంలో అన్నదానం..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



పెన్‌పహాడ్‌లో..



ఆత్మకూర్ (ఎస్) : రామన్నగూడెంలో..



అర్వపల్లి : తిమ్మాపురంలో పూజలు..

ఆకట్టుకుంటున్న గణనాథులు



సూర్యాపేట హనుమాన్ చౌరస్తాలోని విగ్రహం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట..